**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 4 | volume: 1 , Issue: 4 | శుక్రవారం 1.08.2025 పేజీలు : 8 వెల : 3.00


## మూడు నెలల్లో నిర్ణయం తీసుకోండి



- ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు ఆదేశం...
- పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు...
- మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశం...

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. నిర్ణీత కాలవ్యవధిలో స్పీకర్లు నిర్ణయం తీసుకోకపోవడంతో గతంలోనూ కాలవ్యవధిని నిర్ణయిస్తూ ఆదేశాలిచ్చిన సుప్రీంకోర్టు తాజా తీర్పులో కొన్ని కీలక అంశాలను ప్రస్తావించింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగంలో పార్లమెంట్ (శాసన వ్యవస్థ), సుప్రీంకోర్టు, పాలన వ్యవస్థ మూల స్తంభాలుగా ఉన్నాయి. ఇందులో వాటి అధికారాలు, పరిధులు వాటికున్నాయి. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం రాజ్యాంగ మౌలిక సూత్రాల ప్రకారం, పార్లమెంట్ రూపొందించిన చట్టాల ప్రకారం నడచుకోవాల్సి ఉంటుంది. కొత్తగా రూపొందించే చట్టాలు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విఘాతం కలిగించేలా ఉన్నప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకుని, వాటిని రద్దు చేసే అధికారం ఉంది. ఈ క్రమంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు శాసన వ్యవస్థకు, న్యాయ వ్యవస్థకు మధ్య అనేక వివాదాలు తలెత్తాయి. ఎవరు సుప్రీం అన్న ప్రశ్న ఎదురైంది. శాసన వ్యవస్థలో స్పీకర్ లేదా చైర్మన్ సుప్రీం అయినప్పటికీ.. ఆయన తీసుకున్న నిర్ణయాలు న్యాయసమీక్షకు లోబడి ఉంటాయని రాజ్యాంగం చెబుతోంది. తాజాగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును లోతుగా విశ్లేషిస్తే..


మిగితా 7లో...

## సీఎం చేతికి కాళేశ్వరం నివేదిక
## కీలక భేటీకి రంగం సిద్ధం



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇప్పటికే ప్రభుత్వానికి అందింది. ఈ నేపథ్యంలో ఈ నివేదికపై శుక్రవారం హైదరాబాద్‌లో కీలక సమావేశం జరగనుందని తెలుస్తోంది. శుక్రవారం సచివాలయంలో ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావుతోపాటు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బుజ్జా అందజేయనున్నారు. అనంతరం ఈ నివేదికపై వీరు చర్చించనున్నట్లు సమాచారం. వచ్చే కేబినెట్ భేటీలో ఈ నివేదికపై చర్చించి.. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించింది. అందులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని నిర్మించింది. అయితే 2023 ఎన్నికలకు కొద్దిరోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని కొన్ని ఫిల్లర్లు కుంగాయి. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని.. అందుకే ఈ విధంగా జరిగిందంటూ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ఆరోపణలు గుప్పించాయి. ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే.. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అనంతరం ఈ వ్యవహారంపై ఉమ్మడి ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్‌తో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారు. 2024, మార్చిలో ఈ కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. దాదాపు 15 నెలల పాటు అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి ఇంజనీర్ ఇన్ చీఫ్ వరకు, పలువురు ఉన్నతాధికారులు, సిబ్బందిని సైతం ఈ కమిషన్ విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావులను సైతం ఈ కమిషన్ విచారించింది. గురువారం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. ఈ నివేదికను నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు. అనంతరం ఆయన.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు అందజేసిన విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సచివాలయంలో శుక్రవారం జరిగే కీలక సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ సైతం హాజరయ్యే అవకాశముందని తెలిస్తుంది. అనంతరం ఆయన.. కోల్‌కతా బయలుదేరి వెళ్తారనే ప్రచారం సాగుతోంది.

## గుజరాత్‌ను వణికించిన
## భూకంపం




అహ్మదాబాద్ : గుజరాత్‌లోని కచ్ జిల్లాలో గురువారం ఉదయం స్వల్ప భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.3గా నమోదైనట్లు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్మాలాజికల్ రీసెర్చ్ ప్రకటించింది. భూకంపం ఉదయం 9.52 గంటలకు సంభవించిందని పేర్కొంది. కచ్ జిల్లాలోని బేలాకు నైరుతి దిశలో 16 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం కేంద్రీకృతమైనట్లు ఐఎస్ఆర్ తెలిపింది. ఈ స్వల్ప భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని జిల్లా విపత్తుల నిర్వహణ అధికారి వెల్లడించారు. కచ్ జిల్లా భూకంపానికి వెరీ హై రిస్క్ జోన్ అని పేర్కొన్నారు. తక్కువ ప్రకంపనలతో ఇక్కడ తరుచుగా భూంకపాలు సంభవిస్తాయన్నారు. 2001లో సంభవించిన భూకంపం వల్ల కచ్‌లో 13,800 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 1.67 లక్షల మంది గాయపడ్డారు.

# 10 రాష్ట్రాల్లో
# 41 బర్డ్ ఫ్లూ కేసులు



- కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది...
- రాజ్యసభకు కేంద్రం లిఖితపూర్వక సమాధానం...


ఈ ఏడాది ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 41 బర్డ్ ఫ్లూ కేసులు నమోదయ్యాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని తెలిపింది. బుధవారం రాజ్యసభ కు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖల మంత్రి ప్రొఫెసర్ ఎస్పీ సింగ్ బఘేల్ పేర్కొన్నారు. అయితే ఈ ఇన్‌ఫెక్షన్‌లు పక్షి జాతికి చెందని పులి, సింహం, చిరుత, దేశవాలీ పిల్లుల్లో కూడా కనిపించాయని మంత్రి తెలిపారు. అంటే మానవుల్లో కూడా బర్డ్ ఫ్లూ రిస్క్ పెరిగే ప్రమాదం ఉందనడానికి ఇది సంకేతమని మంత్రి పేర్కొన్నారు. ఈ ఏడాది జూలై 24 నాటికి భారత్‌లో మొత్తం 41 బర్డ్ ఫ్లూ కేసులు వెలుగుచూశాయని, గడిచిన ఐదేళ్లలో నమోదైన కేసులతో పోల్చుకుంటే ఈ సంఖ్య తక్కువేనని తెలియజేశారు. 2024లో జూలై 24 నాటికి 49 కేసులు నమోదయ్యాయని, 2021లో అత్యధికంగా 118 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. అతి తక్కువగా 2023లో 15 కేసులు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. ఇప్పటివరకు మహారాష్ట్ర, ఛత్తీసగఢ్, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, బీహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కేసులు నమోదయ్యాయని మంత్రి తన రిటన్ రిప్లేలో పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూ నియంత్రణకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు.

## ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో బీఆర్ఎస్ 'ఎక్స్' వేదికగా స్పందించింది. సత్యమేవ జయతే అంటూ ట్వీట్ చేసింది. తెలంగాణలో ఉప ఎన్నికలు అనివార్యం కానున్నాయని పేర్కొంది.

## ఫ్యూచర్ సిటీ
## నిర్మాణంలో ముందడుగు



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 15 వేల ఎకరాల్లో నిర్మించదలచిన ఫ్యూచర్ సిటీ మీదుగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రహదారి నిర్మాణానికి ఎట్టకేలకు అడ్డంకులు తొలిగాయి. ఓఆర్ఆర్ సమీపం రావిర్యాల నుంచి ఆర్ఆర్ఆర్ సౌత్ భాగంలోని ఆమనగల్లు వరకు మొత్తం 41.5 కిలోమీటర్ల నిర్మాణానికి టెండర్లు ఫైనల్ అయ్యాయి. దీనికి రతన్‌టాటా రోడ్డుగా పేరు పెట్టారు. రెండు దశల్లో నిర్మాణం : రెండు దశల్లో ఈ రేడియల్ రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. ఒకటో దశలో రావిర్యాల (టాటా ఇంటర్‌ఛేంజ్) నుంచి మీర్‌ఖాన్‌పేట 19.20 కిలోమీటర్లు మేర రోడ్డు, రెండో దశలో మీర్‌ఖాన్‌పేట నుంచి ఆర్ఆర్ఆర్ సౌత్ భాగం పరిధిలోని ఆమనగల్లు వరకు 22.30 కిలోమీటర్లు రోడ్లు నిర్మాణం చేపట్టనున్నారు. హెచ్ఎండీఏ టెండర్లు ఖరారు చేయడంతో త్వరలోనే పనులు మొదలు కానున్నాయి. రెండు దశలకు కలిపి రహదారి నిర్మాణానికి రూ.4,030 కోట్లు, 1,003 ఎకరల భూసేకరణ రూ.591 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయనుంది. గతంలోనే ప్రణాళికలు : ఓఆర్ఆర్ నుంచి మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, యాచారం, కడ్తాల్, ఆమనగల్లు మండలాల మీదుగా రోడ్డు నిర్మించనున్నారు. ఈ మండలాల పరిధిలోని మొత్తం 26 గ్రామాల మీదుగా రహదారి వెళ్లనుంది.

## మీనాక్షి నటరాజన్ పాద యాత్రను విజయవంతం చేద్దాం



**-యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్...**

**జహీరాబాద్, జులై 31 (మన వార్త):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాదయాత్రను విజయవంతం చేద్దామని యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ పిలుపునిచ్చారు. మీనాక్షి నటరాజన్ సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో రెండు రోజులు పర్యటించనున్నట్లు ఓ ప్రకటనలో నరేష్ గౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రజా పరిస్థితులను తెలుసుకునేందుకు పాదయాత్ర నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో పాదయాత్ర మొదలైనప్పటి నుండి ముగిసే వరకు యువజన కాంగ్రెస్ మిత్రులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆగష్టు 1 శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సంగు పేట కూడలి నుండి జోగిపేట వరకు పాదయాత్ర, శనివారం ఉదయం 10 గంటలకు జోగిపేట లో శ్రమదానం ఉంటుందనిహొవివరించారు.

## సింగల్ యూస్ ప్లాస్టిక్ నివారణ నిర్ణయం అభినందనీయం...




**-కోల రవీందర్ ముదిరాజ్ వర్యావరణ ప్రేమికుడు..,.**

**కుత్బుల్లాపూర్,జులై 31 (మన వార్త ప్రతినిధి రాజు)** పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ సింగల్ యూస్ ప్లాస్టిక్ నివారించడానికి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో హైదరాబాదులో విచ్చలవిడిగా నాణ్యతలేని కవర్లు వాడడం వల్ల అట్టి కవర్లు ఇస్తరాకులు డ్రైనేజీల్లో నుండి హైదరాబాద్ వర్షం వచ్చినప్పుడు మునిగిపోతాయన్నారు, గోమాత, జలమత, బుమతాను, కాపాడినవారము అవుతామన్నారు.కావున దీనిపై నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియపరుస్తూ, నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్ తయారీదారులపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కంపెనీ యజమానులకు జైలు శిక్ష విధించే విధంగా చట్టం తీసుకురావాలని దీనితో పర్యావరణమే కాకుండా ప్రజల ఆరోగ్యాలు చెడిపోయి క్యాన్సర్ వివిధ రోగాలకు గురి అవుతున్నారని ప్రముఖ డాక్టర్ నాగేశ్వరరావు చెప్పడం కూడా జరిగింది. ఈ నిర్ణయానికి కట్టుబడి ఉండి ప్రజలను అవగాహన కల్పిస్తూ పాఠశాలల్లో, టెంపుల్ వద్ద వద్ద ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి పర్యావరణ ప్రేమికుడు సూచించారు. దీనివలన గ్రామ రైతు లకు ఉపాధి, మోదుగ, అరటి మొక్కలు పెంచడం ద్వారా పశువుల కు దాన, పంటకు యేరువు లభిస్తుందిహొఅనిహొఅన్నారు...

## జీవాలకు మూతి వాపు టీకాలు వేయించాలి...



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జీవాలకు తప్పనిసరిగా నీలి నాలుక మూతి వాపు టీకాలు వేయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం రోజు యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో గొర్రెలకు వేసే ఉచిత బ్లూటాంగ్ వ్యాక్సిన్ క్యాంపును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తేది 29.07.2025 నుండి 08.08.2025 వరకు ప్రభుత్వం ఉచితంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మూతి వాపు వ్యాధి నివారణ టీకాల్లో బాగంగా వంగపల్లి గ్రామంలో గొర్రెల కాపరి అయిన కొమురయ్యకి సంబంధించిన గొర్రెలకు గురువారం వాక్సిన్ వేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలం కావడంతో మూగ జీవాలకు వ్యాధులు ప్రబలకుండా కాపరులు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. పశువైద్య డాక్టర్లు సకాలంలో వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో క్యాంపులు నిర్వహించి సకాలంలో జీవాలకు టీకాలు వేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను గొంగడి , గొర్రె పిల్లతో సన్మానించిన గొర్రెల కాపరులు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి మోతిలాల్ , సిబ్బంది తదితరులుహొపాల్గొన్నారు.

## కెనాల్ ను సందర్శించిన ప్రభుత్వ విప్....



**-గుండాల చెరువులు నింపడమే మా లక్ష్యం...**

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జనగామ జిల్లా కుందారం గ్రామ సమీపంలో ఉన్న కెనాల్ ను ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య గురువారం రోజు సందర్శించారు. ఈ సందర్భంగా నవాబ్ పేట రిజర్వాయర్ కు నీటిని విడుదల చేసిన అనంతరం గుండాల మండలానికి నీరు అందించేందుకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య తనవంతు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా కుందారం వద్ద కెనాల్ గేటు ను తిప్పి నీటిని విడుదల చేశారు. తీవ్ర వర్ష ప్రభావం వల్ల సాగు తాగు నీటికి ఇబ్బంది ఏర్పడిన నేపథ్యంలో నేడు నవ పిట్ట రిజర్వాయర్కు నీటిని విడుదల చేసి అక్కడ నుండి గుండాల మండలానికి వీటిని అందించనున్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో చర వాణిలో మాట్లాడి గుండాల మండల ప్రజల కోసం ఎక్కువ శాతం నీటిని విడుదల చేయాలని గతంలో మీరు చేసిన కృషి బాగుందని ఇప్పుడు కూడా గుండాల మండలంలో పలు చెరువులను నింపేందుకు రైతులు ప్రజల పట్ల కృషి చేయాలని చేరవాణి ద్వారా మాట్లాడడంహొజరిగింది.

## రామాయంపేటలో బిర్యాని పాయింట్ ను ప్రారంభించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి...



**రామాయంపేట జూలై 31 (మన వార్త)** రామాయంపేట మండల కేంద్రంలో నస్కల్ గ్రామానికి చెందిన లాలా గౌడ్ వర్ష రుద్ర బిర్యానీ పాయింట్ ఏర్పాటు చేసుకున్నారు, నూతనంగా ఏర్పాటు చేసుకున్న బిర్యాని పాయింట్ ను రామయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ తో కలిసి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన వర్షా రుద్ర బిర్యాని పాయింట్ నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ దినదినం అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు, ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులను ఈ సందర్భంగా లాలాగూడ కుటుంబ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో నిజాంపేట మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు పబ్బాసత్యం, మల్లేష్, బిజెపి నాయకుడు శంకర్ గౌడ్, పుట్టి అక్షయ్, నిజాంపేట మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,హాస్నుద్దీన్, శ్రీనివాస్, ఎల్లా గౌడ్, తదితరులుహొపాల్గొన్నారు.

## బీసీ బిల్లుల ఆమొదంకై సమిష్టిగా, సమన్వయంతో,అఖిలపక్షంతో ఢిల్లీలో దీక్షలు చేపట్టాలని సీఎంకు విజ్ఞప్తి..



**-తెలంగాణ జాగృతి హైదరాబాద్లో ఆగష్టు 4 నుండి 7 వరకు నిరాహారదీక్ష...**

**-పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం....**

**వేములవాడ , జూలై 31 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉభయ సభల్లో 2025 మార్చి 17 న ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులు బిల్ -3 , బిల్ - 4 లను రూపొందించి పంపిన వేరు వేరు రెండు బిల్లులు పెండింగ్లో ఉండడంతో పాటుగా,రాష్ట్ర కేబినెట్లో పంచాయతీరాజ్ చట్టం 2018 నీ సవరించి గవర్నర్ ఆమోదంకై పంపిన అర్డినేన్స్ కూడ కేంద్రంలో పెండింగ్లో ఉన్నందున అట్టి బిల్లుల ఆమోదానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఆగస్టు 5 న డిల్లీలోని జంతర్మంతర్ వద్ద మహాధర్నా చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని,అలాగే ఆగష్టు 8 న కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ పక్షాన బీసీ గర్జన చేపట్టి తదుపరి రాష్ట్రపతిని బీసీ బిల్లుల ఆమోదంకై కలుస్తామని ప్రకటించడం,అలాగే బీసీ రిజర్వేషన్ల సాధనకు ఆగష్టు 4 నుండి 7 వ తేదీ వరకు హైద్రాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరాహారదీక్షను చేపట్టనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కూడ ప్రకటించడం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ హర్షం ప్రకటించారు.కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం తెలుపాలని దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలు ముందుకొచ్చినందున, బీజేపీ పార్టీ నేతలను కూడ ఒప్పించి, మెప్పించి అసెంబ్లీ సాక్షిగా అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకెళ్తానని ఇచ్చిన మాట ప్రకారం సమిష్టిగా,సమన్వయంతో అఖిలపక్షాన్ని,బీసీ సంఘాలను కలుపుకొని డిల్లీలో దీక్ష చేపట్టాలని,ప్రధానిని,రాష్ట్రపతిని కలవాలని,బిల్లుల ఆమోదం పొందేవరకు ఢిల్లీలోనే మకాం పెట్టాలని సిఎం కి నరేందర్ విజ్ఞప్తి చేశారు.ఈనెల 25 లోపున స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని, సెప్టెంబర్ 30 లోపున స్థానిక ఎన్నికలు పూర్తి చెయ్యాలని రాష్ట్ర హైకోర్టు తేది: 25-6-2024 న ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం విధితమేనని,పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 21 న ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు పార్లమెంట్లో బీసీ బిల్లుల ప్రస్తావన రాకపోవడం ,గవర్నర్ ద్వార కేంద్రానికి వెళ్లిన ఆర్డినెన్స్ కు ఆమోదం తెలుపకపోవడం బాధాకరమని,బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యంపై కోర్టు విధించిన గడువు లోపున స్థానిక ఎన్నికలు జరుగకపోవచ్చునన్న అనుమానాలు బీసీ వర్గాల్లో వ్యక్తమగుచుండేనని,జాప్యం జరిగితే బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందని నరేందర్హొఅన్నారు

## వేములవాడ రాజన్న ఆలయం లో విధులు నిర్వహిస్తున్న ఇరువురు సిబ్బంది పదవీ విరమణ..



**వేములవాడ , జూలై 31 (మన వార్త ప్రతినిధి నందు రావు)** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడలో సహాయక ఇంజనీర్ (సివిల్) గా పని చేస్తున్న ఆర్. లక్ష్మణ్ రావు మరియు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నుండి బదిలీ పై వేములవాడ లో పని చేస్తున్న జి. లక్ష్మణ్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ రాధా బాయి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చిరు సత్కారం అందజేశారు. అనంతరం ఆలయ యూనియన్ ఆధ్వర్యం లో శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్ర పటం మరియు ప్రసాదము అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ ఈ ఓ తో పాటు, యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఈ ఈ, డి ఈ ఈ లు, ఏ ఈ లు మరియు ఇతర సిబ్బందిహొపాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు




**-ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా అధికారులు ఉండాలి...**

**-సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 31 (మన వార్త ప్రతినిధి )**

సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్ మరియు పి.వి. శ్రీనివాస్ రావు గురువారం జిల్లాకు విచ్చేశారు. జిల్లాకు విచ్చేసిన కమిషనర్లకు ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రధాన కమిషనర్ బోరేటి అయోధ్య రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐ డి ఓ సి కార్యాలయం ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్లు మొక్కలు నాటారు.సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించే విధంగా రాష్ట్రంలో 11 జిల్లాలు ఎంపిక చేసుకుని చట్టంలోని సెక్షన్ల పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీని ద్వారా ఆర్టిఐ కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చు అన్నారు. అధికారులందరూ ప్రజలకి తగిన సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 17 శాఖల్లో వచ్చే మార్చి లోపు అన్ని కేసులు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు మరియు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు.ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌర సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు.జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన సమాచార హక్కు కమిషనర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాలువా మరియు మెమొంటోతో సత్కరించారు.ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవోలు మధు, దామోదర్, అన్ని శాఖల పౌర సమాచార అధికారులు మరియు తదితరులుహొపాల్గొన్నారు

## సరైన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించిన సెహగల్ ఫౌండేషన్...




**చిన్న శంకరం పేట జూలై 31 (మన వార్త )**చిన్న శంకరంపేట మండలం మదూర్ గ్రామంలో సెహగల్ ఫౌండేషన్ మరియు పరివర్తన ప్రాజెక్టు ఆధ్వర్యంలో సరైన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, సేంద్రియ సాగు, హరిత ఎరువులు, ఎండు నూనె, పంటల సాగు పురుగు నియంత్రణ విధానాలు, తదితర వ్యవసాయ సంబంధిత అంశాలపై రైతులకు క్షుణ్ణంగా వివరించారు, ఈ సందర్భంగా ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌతం మాట్లాడుతూ రైతులు పురుగుమందు పిచికారి చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మాటలకు రైతులు ఎరువులను మోతాదుకు మించి వాడకూడదని, ఆయన రైతులకు సూచించారు, రైతులు పురుగుమందులు కానీ ఎరువులు కానీ వ్యవసాయ అధికారుల సూచనల మేరకే వాడాలని పంటలపై ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి శేఖర్, పంచాయతీ కార్యదర్శి ప్రతిభ, సెహగల్ ఫౌండేషన్ వ్యవసాయ నిపుణుడు మణిదీప్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ విక్రాంత్, గ్రామ కమ్యూనిటీ మొబిలైజర్ కావ్య రెడ్డి, సేహగల్ ఫౌండేషన్ సభ్యులు తదితరులుహాొపాల్గొన్నారు

## స్థానికసంస్థల్లోవికలాంగులకు ప్రాతినిధ్యంకల్పించాలి:ఎమ్మార్వో ఇబ్రహీంకు వినతి పత్రం



**కల్వకుర్తిజులై 31 మన వార్త ప్రతినిధి.**
కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీసులో ఈరోజు వికలాంగులకు రాబోయే స్థానిక సంస్థల్లో ఛత్తీస్గడ్ రాజస్థాన్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కల్వకుర్తి ఎమ్మార్వో ని ఈరోజు స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ కల్వకుర్తి మండలం ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాన్నిఅందజేసింది. ఈవినతిపత్రంలోగ్రామపంచాయతీలు మండల పరిషత్తులు మరియు జిల్లా పరిషత్తులలో నామినేటెడ్ సభ్యులుగావికలాంగులనునియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలన వ్యవస్థలో వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే రాజీవ్ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లు, తదితర పథకాలు కోటా ప్రకారం పూర్తిస్థాయిలో వికలాంగులకు అందుతాయని వికలాంగులు ప్రత్యక్షంగా పాలనవ్యవస్థలోభాగస్వాములు కావడం వల్ల తమ అధికారులకు స్పష్టంగా తెలియజేయగలరని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకొని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ కల్వకుర్తి ఎమ్మార్వో ఇబ్రహీంనుకోరారు. ఈకార్యక్రమంలోఉమ్మడి జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటయ్య. కల్వకుర్తి మండల కన్వీనర్ మాచర్ల రవి. మండల సలహాదారుడుస్వామి. దివ్యంగానాయకులు షేక్. బురాన్. బసవయ్య. తదితరులుహాొపాల్గొన్నారు.

## పోలీస్ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకు డ్యూటీ మీట్‌లు దోహదపడుతాయి

## తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్



**వరంగల్ జూలై 31(మనవార్త ప్రతినిధి):**పోలీస్ అధికారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకుగా పోలీస్ డ్యూటీ మీట్‌లు ఎంతగానో దోహదపడుతాయని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో పి.టి.సి మామూనూర్ వేదికగా ఎర్పాటు రెండవ తెలంగా పోలీస్ డ్యూటీ మీట్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్ట్, అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్, ఈ డ్యూటీ మీట్‌ను ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు జరగన్న ఈ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో రాష్ట్రంలో ఏడు జోన్లతో పాటు సైబరాబాద్,రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్లు,సిఐడి ఇంతెలిజెన్స్,యాంటీ నార్కోటిక్ బ్యూరో,సైబర్ సెక్యూరిటీ వింగ్, జి.ఆర్.పి,ఐటీఅండ్‌టి,అక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సూమారు నాలుగు వందలకుపైగా పోలీస్ అధికారులు,సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్,కంప్యూటర్,డాగ్ స్క్వాడ్, ప్రోపెషనల్ ఫోటోగ్రఫీ,వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీ పడనున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా ఈ పోటీల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు నిర్వహించిన అనంతరం క్రీడాలో ముఖ్య అతిధి చేతుల మీదుగా డ్యూటీ మీట్ జెండాను ఎగురు వేసారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ నూతన ఉత్తేజంతో ఈ పోటీల్లో పాల్గొన్న అధికారులకు ముందుగా అభినందనలు తెలియజేస్తూ దేశంలో నేర దర్యాప్తుతో పాటు అన్ని విభాగాల్లో తెలంగాణ మొదటి రెండు స్థానాల్లో నిలువడం సంతోషించదగ్గ విషయమని మీరందరు కష్టపడి పని చేయడం ద్వారా మనకు ఈ కీర్తి ప్రతిష్ఠలు వచ్చాయని,అలాగే జాతీయ స్థాయిలో డ్యూటీ మీట్‌లో చక్కటి ప్రతిభ కనబరి అన్ని విభాగాల్లో పతకాలను సాధిస్తారని ఆశిస్తూన్నాని. మీరందరిపై నమ్మకం వుంది. మీరందరు కఠినంగా సాధన చేస్తే తప్పక విజయం సాధిస్తారని. అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాతూ వరంగల్‌లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ఇది రెండవ సారని,గతంలో 2008 ఇక్కడ డ్యూటీ నిర్వహించడం జరిగిందని,ఇటీవల జరిగిన 68వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీసులు 18 పతకాలు సాధించిన తోలి రాష్ట్ర పోలీస్‌గా తెలంగాణ ఘనత సాధించిందని. ఇదే రీతిలో త్వరలో జరిగే జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించేందుకు ప్రతి కృషి చేయాలని తెలిపారు. అంతకు ముందు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై వివరించారు. ఈ కార్యక్రమములో సిఐడి డీఐజీ నారాయణ నాయక్,ఏస్పీ రాంరెడ్డి, డిసిపిలు అంకిత్‌కుమార్,షేఖ్ సలీమా,రాజమహేంద్రనాయక్, పిటిసి ప్రిన్సపాల్ పూజ, కమాండెట్లు రాంకుమార్, రామకృష్ణతో పాటు ఇతర పోలీస్ అధికారులుహాొపాల్గొన్నారు

## విద్యార్థులకు టైలు బెల్టులు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు..



**ఇల్లంతకుంట, జూలై 31 (మన ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం 1989–90 విద్యాసంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు స్ఫూర్తిదాయక కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత విద్యార్థులకు టైలు,బెల్టను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించగా,మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు బద్దం రవీందర్ రెడ్డి,చేరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు బ్రహ్మచారి స్వామి,పాఠశాల విద్యార్థులు,విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ,విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి చిన్న సహకారం అందించినందుకు సంతోషంగాహాొఉందన్నారు.

## 2 నెలలో రెండు పడక గదులను ప్రారంభిస్తాం...



**–ఇండ్లకు మౌలిక సందుపాయలను కల్పిస్తాం...**
**–త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్...**
**–సంబంధిత అధికారులతో చర్చించి అందుబాటులోకి తెస్తాం...**
**–మాజీ మంత్రి హరిష్ పై ఎమ్మెల్యే కుంభం అనిల్ ఫైర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెంలో డబుల్ బెడ్రూం ఇండ్ల మౌలిక సందుపాయల వాటి పనులను , ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డును అధికారులతో కలిసి పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్థానిక శాసన సభ్యులు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయన్నారు. రెండు నెలల్లో రెండు పడక గదులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అలాగే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను త్వరలో ప్రారంభించడం జరుగుతుందని , రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి మంత్రుల సహకారం కూడా అందుతుంది. మాజీ మంత్రి హరిష్ రావు పై ఎమ్మెల్యే ఫైర్. గురుకుల హాస్టల్ పైన అంత చిత్తశుద్ధి ఉంటే అప్పుడు ఎందుకు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గురుకులాలకు మంచిరోజులు వచ్చాయి. అలంపూర్ లో కొందరు పాదయాత్ర చేస్తున్నారని ఒకటి రెండు వాటిని చుపించి రాష్ట్రం మొత్తం ఒకేలా ఉందని అనాడం సరికాదు. బీసీ డిగ్రీ కళాశాల త్వరలో భువనగిరికి రానుందని తెలిపారు. భువనగిరిలో సంక్షేమ హాస్టల్ ను నూతనంగా నిర్మించి ఇవ్వడానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాలలకు 2 కోట్ల రూపాయలు ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగింది. సాగు నీళ్ళు ఇవ్వడం జరిగిందని , బీసీ రిజర్వేషన్ 42 శాతం కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయాల సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ , మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రే జహంగీర్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ , నాయకులను నూతి రమేష్ తదితరులుహాొపాల్గొన్నారు.

## మా ఉపాధ్యాయురాలు మాకే కావాలి... మండల విద్యాధికారికి వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు



**చిన్న శంకరంపేట జూలై 31 (మన వార్త)**
చిన్న శంకరంపేట మండలం చందంపేట ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయుల గానం ఒక ఉపాధ్యాయుల నవీతను డిప్యూటేషన్ పై ఇతర పాఠశాలకు పంపించడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, మా ఉపాధ్యాయురాలు మాకే కావాలంటే డిమాండ్ చేస్తూ మాజీ ఎంపిటిసి శివకుమార్ ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మండల విద్యాధికారి పుష్పవేనికి వినతి పత్రాన్నీ అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ప్రారంభోత్సవ సమయంలో విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తారని ఉద్దేశంతో 70 మంది విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యా బోధన చూసి సుమారు 120 మంది విద్యార్థుల వరకు పాఠశాలలో చేర్పించడం జరిగిందని, నవిత అనే ఉపాధ్యాయురాలు విద్యార్థులతో మమేకమై ఉంటూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేస్తున్నటువంటి ఉపాధ్యాయురాలిని పాఠశాల నుండి డిప్యూటేషన్ పై పంపించడం మానుకోవాలని, వెంటనే డిప్యూటేషన్ రద్దుచేసి ఉపాధ్యాయురాలని మా పాఠశాలకు పంపించాలని వారి డిమాండ్ చేశారు, నవిత అనే ఉపాధ్యాయురాలు తిరిగి చందంపేటకు రాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ధర్నా రాసారు ఒకరు సైతం చేస్తామని వారన్నారు, ఓవైపు పాఠశాలలో విద్యార్థులు చేరేందుకు తల్లిదండ్రులమీ కృషి చేస్తుంటే మరోవైపు పాఠశాలలో విద్యా బోధన చేస్తున్నటువంటి ఉపాధ్యాయులను డిప్యుటేషన్ పై పంపించడం ఎంతవరకు సంబంధించిన వారు ప్రశ్నించారు, గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు తక్కువ ఉన్న అక్కడ ఉపాధ్యాయులను నియమించకపోవడంతో పాటు విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాల నుండి ఉపాధ్యాయురాలిని డిప్యూటేషన్ పై పంపడం తగదని వారన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివకుమార్ తోపాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మౌనిక, గౌతమి, అనసూయ, లక్ష్మి, శిరీష, వరలక్ష్మి, తదితరులుహాొపాల్గొన్నారు

## మండల కేంద్రంలో ఎంపీ నిధులతో బోరు మోటార్లు మంజూరు..



**గంభీరావుపేట. జులై 31 మన వార్త ప్రతినిధి..**
ప్రజల త్రాగునీటి సమస్య తీర్చడమే బిజెపి లక్ష్యం.. మండల అధ్యక్షుడు కోడె రమేష్...
భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి గంభీరావుపేటలో తాగునీటి సమస్య గురించి తెలుపగా వెంటనే స్పందించి గంభీరావుపేట పట్టణ కేంద్రానికి ఎంపీ నిధుల నుండి రెండు బోర్లు మరియు మోటార్లను అనుమతిని ఇచ్చినందున నేడు భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట పట్టణ కేంద్రంలోని బీసీ డబుల్ బెడ్ రూమ్ వద్ద ఒక బోరును మరియు పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద గల జిపి ట్యాంకు వద్ద రెండవ బోరులు వేయడం జరిగింది, రెండు బోర్లను మోటార్లను సాంక్షన్ చేసి మండల కేంద్రానికి మరిన్ని అభివృద్ధి నిధులు కేటాయిస్తానని సంజయ్ కుమార్ తెలియజేశారని మండల అధ్యక్షులు కోడె రమేష్ తెలిపారు.. పట్టణ కేంద్రంలోని ప్రజల దాహార్తిని తీర్చినందున భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ తరపున మరియు గ్రామస్తులు తరపున రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కి మరియు ఎంపీ బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ గడ్డమీది ప్రసాద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్ కోశాధికారి నాగరాజు గౌడ్ ఉపాధ్యక్షులు నర్సింలు సీనియర్ నాయకులు గంట అశోక్ పత్తి స్వామి రాజు గౌడ్ డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ కృష్ణ కాంత్ పుల్యానాయక్ నర్సింలు రాజిరెడ్డి బాలరాజు నరేష్ నవీన్ రాజు నరేష్ మంద శ్రీనివాస్ రోడ్డ రాజు అధిక ముఖ్య నాయకులు ప్రజలుహాొపాల్గొన్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆర్ఓబి ఆర్ యు బి పనులు వేగవంతం కానున్నాయి



**–సికింద్రాబాద్ డిఆర్ఎం కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం...**

**మల్కాజ్గిరి జిల్లా జూలై 31 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : సికింద్రాబాద్ డిఆర్ఎం కార్యాలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎం గోపాలకృష్ణన్, రైల్వే చీఫ్ ఇంజనీర్ నాగభూషణం ని మర్యాదపూర్వకంగా కలసి, నియోజకవర్గంలో అనేక పెండింగ్‌లో ఉన్న రైల్వే సంబంధిత పనులను వేగంగా చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆర్ యు బి పనులు కొరత గతిన ప్రారంభం భూదేవి నగర్ ఆల్వాల్ రైల్వే స్టేషన్ వద్ద పాదచారుల కోసం అదనపు గేటు ఏర్పాటు శ్రీనగర్ కాలనీ మౌలాలి లో డ్రైనేజీ కోసం ఐలా స్థలం గుండా పైపులైను వేసేందుకు అనుమతి తాళ్లబస్తీ ఈస్ట్ ఆనంద్ బాగ్ లో రైల్వే కాంపౌండ్ వాల్ నిర్మాణం వాజ్పేయి నగర్ నేరెడిమేట్ లో ఆర్ యు బి పనులు తక్షణమే ప్రారంభం చంద్రగిరి వినాయక్ నగర్ కాలనీలో రైల్వే స్థలంలో నీరు నిల్వ ఉన్న ప్రదేశంలో డ్రైనేజీ మెరుగుదల వినతులకు రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జె.ఏ.సి వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, చిన్న యాదవ్, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, బంటి, భరత్, దినేష్ తదితరులుహాొపాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**గంభీరావుపేట. జులై 31 మన వార్త ప్రతినిధి..**
శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కేకే మహేందర్ రెడ్డి లతో కలిసి గంభీర్ రావు పేట మండలం లింగన్న పేట గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిపే 3వ పెట్రోల్ బంక్ ప్రారంభించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమం ఎజెండాగా ఇందిరమ్మ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని అన్నారు. ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా ప్రపంచం కొనియాడేలా ఇందిరమ్మ పాలన చేసిందని అన్నారు. బ్యాంకుల జాతీయకరణం, గరిబీ హఠావో నినాధంతో ప్రత్యేక కార్యక్రమాలు, కూడు,గుడు,గుడ్డ అమలు, దళితులకు భూ పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. పేద ప్రజల, మిడిల్ క్లాస్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ వారి అభ్యున్నతికి పని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు ప్రజల ప్రయోజనాలు పట్టించుకోలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో నిర్మించిన శ్రీరాంసాగర్, మానేర్, నాగార్జున సాగర్, కడెం, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులు నేటికి ప్రజలకు సేవలు అందిస్తున్నాయని అన్నారు. రైతును రాజు చేసేందుకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను ప్రారంభించామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు పథకం ప్రారంభించి రెండు సార్లు ఇప్పటికే చెల్లింపులు చేశామని అన్నారు. గత పాలకులు వడ్డీ లేని రుణాల లబ్ది మహిళలకు ఎగొట్టిందని ఆయన విమర్శించారు. మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకేపి ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించడంతో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 నెలలో మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెట్రోల్ బంక్ ద్వారా లక్షల రూపాయల ఆదాయం వస్తుందని, ఆ నిధులను రివాల్వింగ్ ఫండ్ లో పెట్టి బాగా వినియోగించుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను త్వరగా పూర్తి చేయడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బంది కు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ ఆదికారి లక్ష్మీ రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ లక్ష్మి, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, రాజన్న సిరిసిల్ల చేహొజారీహొచేయనైనది.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే...




**నిజాంపేట జూలై 31 (మన వార్త ప్రతినిధి )**నిజాంపేట మండలం చల్మెడ గ్రామ తాజా మాజీ ఎంపిటిసి నంద్యాల బాల్ రెడ్డి మంజుల, ల కుమార్తె నిఖిత నిశ్చితార్థానికి గురువారం మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్,సొసైటీ చైర్మన్ బాజా చంద్రం, మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,బిజ్జా సంపత్,బిఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, బజార్ చిన్న తిరుమల గౌడ్, పన్యాల వెంకటరెడ్డి,నాయిని మహేష్,లక్ష్మణ్,ఆకులమహేష్,తదితరులుహొపాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలి




**–కవితక్కను విమర్శించే స్థాయి కాంగ్రెస్ మహిళా నాయకులకు లేదు: వీరన్న...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 31 (మన వార్త ప్రతినిధి)**
రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని తెలంగాణ జాగృతి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి డి వీరన్న అన్నారు. బీసీ రిజర్వేషన్లను ఆమోదించాలని కోరుతూ ఆగస్టు 4,5, 6 తేదీలలో హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరిగే తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితక్క నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం కొత్తగూడెం పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలకు న్యాయం చేయాలని గత రెండు సంవత్సరాల నుండి ఏకధాటిగా బీసి హక్కుల కోసం ఉద్యమిస్తున్న కవితక్క పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి క్యాబినెట్లో ఆర్డినెన్స్ చేయడం జరిగిందని దానిని ఆమోదించేంతవరకు జాగృతి పోరాటం చేస్తుందని అన్నారు. నేడు బీసీ సంఘాల జేఏసీగా ఉద్యమిస్తున్నారంటే దానికి కారణం కవితక్క అని అన్నారు. కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల వివక్షతను చూపిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల వివక్షతను ప్రదర్శిస్తూ పబ్బం గడుపుతుందని అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని మహిళ కాంగ్రెస్ నాయకులు బీసీల కోసం పోరాటం చేస్తున్న కవితక్క మీద అవావాకులు, చవాకులు పేలితే సహించేది లేదని హెచ్చరించారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి కోసం బహిరంగ చర్చకు సిద్ధం అని అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు కవితక్కని విమర్శించే అర్హత లేదని పేర్కొన్నారు. బీసీ బిల్లుకు చట్టబద్ధత కోసం జరిగే నిరాహార దీక్షను జిల్లాలోని సబ్బండ వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పవన్ నాయక్, విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ లకావత్ సురేష్, రాయల రమణయ్య, మాలోత్ రాజేంద్ర నాయక్, పృధ్వి, రేణుక, స్వరూప, ఆదినారాయణ, ప్రవీణ్, ప్రసాద్, వెంకన్న, కృష్ణ తదితరులుహొపాల్గొన్నారు.

## గుండ్రెడ్డిపల్లిలో సి.ఎం.ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం




**తూప్రాన్, జులై, 31(మన వార్త ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)**
మెదక్ జిల్లా తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లిలో సి.ఎం.ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో అనేక మంది ప్రజలు పాల్గొని తమ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన వైద్య సలహాలు పొందారు. ప్రత్యేకించి అనేక విభాగాలలో నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా అందించారు. ఈ వైద్య శిబిరం గ్రామ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో, మరియు ప్రాథమిక వైద్యం అందించడంలో కండ్లకోయ లోని సి.ఎం.అర్ హాస్పిటల్ వైద్యులు ముఖ్యపాత్ర పోషించారు. ఈ వైద్య శిబిరం లో సి.ఎం.అర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సాయిశ్రీ, డాక్టర్ శివ, మార్కెటింగ్ మేనేజర్ దుర్గ ప్రసాద్ రెడ్డి, మార్కెటింగ్ కో ఆర్డినేటర్ రాజ్ నారాయణ, అప్తాల్ అసిస్టెంట్ అనూష , గుండ్రెడ్డిపల్లి గ్రామ కార్యదర్శి తదితరులుహొపాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి...



**–లబ్ధిదారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరూ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం రోజు భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు పనులను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో ఉన్నాయి , అవి ఏ దశలో ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. లబ్ధిదారులు అందరూ వేగంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. డబ్బులు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి సోమవారం మీ అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయని లబ్ధిదారులకు సూచించారు. ఇండ్లు ప్రారంభించడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే మీ గ్రామంలో మహిళా సంఘాల ద్వారా లోన్ తీసుకొని ఇంటి నిర్మాణాలు వేగంగా చేపట్టాలన్నారు. మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులకు సంబంధించిన మెటీరియల్ ను కూడా తక్కువ ధరలకు ఇచ్చేందుకు ప్రతి మండలంలో కమిటీలు వేశావని తదనుగుణంగా లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొనడంహొజరిగింది.

## మేస్త్రీలకు అధిక డబ్బులు ఇవ్వకండి...



**–అవసరమైన స్టీల్ వాడుకొని 5 లక్షల్లోనే ఇంటి నిర్మాణం చేసుకోవాలి...**

**–లబ్ధిదారులు గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండాలి...**

**–హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వి.పి గౌతం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**
మేస్త్రీలకు అధికంగా చెల్లించకండిఅవసరమైన మేర మాత్రమే స్టీల్ ను వాడుకోవాలని , 5 లక్షల లోనే ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకోని , గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉండాలని హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వి.పి గౌతం తెలిపారు. గురువారం రోజు భువనగిరి ఆలేరు నియోజకవర్గల లోని పలు మండలాలైన తుర్కపల్లి మండలంలోని వాసలమర్రి , బీబీనగర్ మండలం కొండమడుగు , బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి , మేడిపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ముఖాముఖీ గా మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. సొంత ఇంటిని కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని నిర్మాణపు పనులను వేగవంతం పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ హౌసింగ్ డిపార్ట్ మెంట్ కార్యదర్శి , హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ , వి.పి గౌతం సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం అమలు తీరును పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్లను పరిశీలిస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన 5 లక్షల రూపాయలతోనే , అన్ని వసతులతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవచ్చని వివరిస్తూ , స్థానికంగా మేస్త్రీలకు చెల్లిస్తున్న ఛార్జీలను అడిగి తెలుసుకున్నారు. మేస్త్రీలకు చెల్లింపులు అధికంగా ఉన్నాయని వాటిని తగ్గించు కోవాలని తెలిపారు. లబ్ధిదారులకు సూచిస్తూ , ఒకటి రెండు చోట్ల నిర్మాణపు పనుల్లో 16 ఎంఎం స్టీల్ వాడకాన్ని గమనించి 12 ఎంఎం స్టీల్ ను వాడితే సరిపోతుందని మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. అలాగే పునాదుల వరకే పిల్లర్లను (షార్ట్ పిల్లర్ విధానం) నిర్మించినా ఇళ్లు ధృడంగా ఉంటాయని , వాటిపై భవిష్యత్తులో మరో అంతస్తు వేసినా తట్టుకునే సామర్థ్యం ఉంటుందని , లబ్ధి దారులకు తెలియచేస్తూ , నిర్మాణపు పనులను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. అలాగే ఇసుక , సిమెంట్ తదితర వాటి లభ్యతపై కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. యాదగిరిగుట్ట ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న మోడల్ హౌజ్ ను సందర్శించి , దానిని పనులను త్వరగా పూర్తి చేసి , హౌసింగ్ కార్యాలయంగా వినియోగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి , హౌసింగ్ కార్పొరేషన్ ఈ డి విజయసింగ్ , ఎంపిడివో సంబంధిత అధికారులు తదితరులుహొపాల్గొన్నారు.

## వాసవి ఆలయంలో శ్రావణ మాసం పూజలు విజయవంతం చేయాలి – జగ్గయ్యగారి శేఖర్



**గజ్వేల్ జూలై 31 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
రామాలయంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం పూజలు విజయవంతం చేయాలని నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శుక్రవారం అనగా 1/8/2025 రోజున ఉదయం 8.00 గంటలకు పంచామృత అభిషేకములు మరియు 9.00 గంటలకు గోపూజ మరియు10.00 గంటలకు వాసవి అమ్మవారికి మహిళా మణులచే కుంకుమార్చన , లక్ష పుష్పార్చన మరియు వాసవి అమ్మవారి పారాయణం మరియు వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కలదు. ఇట్టి కార్యక్రమానికి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి కృప కరుణాకటాక్షాలు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్, వాసవి క్లబ్ కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం, ఉపాధ్యక్షులు గంగిశెట్టి ఉమేష్, అడ్వైజర్ ప్రశాంత్, బుద్ధ శంకరయ్య, తొడుపునూరి కాశీనాథ్, గందే సంతోష్, బచ్చు రవిహొపాల్గొన్నారు.

## స్కాలర్షిప్పులు విడుదల చెయ్యాలని నిరసన ర్యాలీ



**-విద్య పై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణ...**

**జహీరాబాద్, జులై 31 (మన వార్త):** పెండింగ్ స్కాలర్షిప్పులు, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని నిరసిస్తూ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న పలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు సుమారు 2 వేల మంది స్థానిక జాతీయ రహదారి 65 పై పిడి ఎస్ యు విద్యార్థి సంఘము ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ మాట్లాడుతూ పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రతి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే విడుదల చేయాలని, ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులను విద్యకు దూరం చేయకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి ఉన్నత విద్యను అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల బకాయిలను విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. 2024-25 విద్యా సంవత్సరానికి రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 7,200 కోట్లు బకాయిలు ఉన్నాయని, ఎమ్మెల్యే లకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు లక్షల్లో జీతాలను ఇస్తుందని, ప్రపంచ అందాల పోటీలకు దాదాపు 200 కోట్ల రూపాయల ఖర్చు చేయడం సిగ్గు చేటన్నారు. ప్రాథమిక హక్కు అయిన విద్యాభివృద్ధికి, పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల ఫీజులు విడుదల చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు సందీప్, జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, జిల్లా నాయకులు శ్రీకాంత్, దినేష్, డివిజన్ నాయకులు ఎండి ఇస్మాల్, గోపాల్, రాకేష్, సుస్మిత, స్వాతి తదితరులుహొపాల్గొన్నారు.

## పౌర హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి భాధ్యత...




**-జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్...**

**-భువనగిరి డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భారత రాజ్యాంగం ప్రకారం కల్పించబడిన పౌర హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ , భువనగిరి డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్ లు అన్నారు. గురువారం రోజు భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో జరిగిన పౌరహక్కుల దినోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రకారం కుల వివక్ష ఉండరాదని , కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని కోరారు. గ్రామంలో ఆరోగ్యం , పరిశుభ్రత , పిల్లల రక్షణ , పిల్లల చదువులు , అమెరికా లాంటి విదేశాల్లో చదువుకొనే అవకాశాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ పౌరహక్కుల దినోత్సవంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి , సోషల్ వర్కర్ కొడారి వెంకటేష్ , హెచ్ డబ్ల్యూ ఓ నాగ సైదులు , గ్రామ పంచాయతీ కార్యదర్శి బట్టు స్వాతి , గ్రామ మాజీ వార్డు సభ్యులు వెంకటేష్ , గ్రామ హెల్పర్ , గ్రామ ఆశా వర్కర్లు బోగ పుష్ప , మైలారం పద్మ , ఎం ఎల్ హెచ్ పి విజయ గ్రామ ప్రజలుహొపాల్గొన్నారు.

## అక్రమంగా హౌస్ అరెస్ట్



**జైనూర్ జూలై 31 ( మన వార్తా )** ప్రతినిధి గాంధీ భవన్ ముట్టడికి వెళ్లనియకుండా అక్రమ అరెస్ట్ చేయడం సరి కాదు... గిరిజన లంబాడిలా ఐక్యవేదిక ఆశీఫాబాద్ కొమురంభీం జిల్లా అధ్యక్షులు జాదవ్ గణపత నాయక్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో లంబాడిలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ తో గురువారం జైనూర్ మండలంలోని జండాగూడ రాంనగర్ గ్రామంలో ఉదయానే పోలీసులు చేరుకొని హౌస్ అరెస్ట్ చేయడం సరి కాదు. ఈసందర్బంగా గణపత నాయక్.మాట్లాడుతూ పేగులు మేడలో వేసుకుంటాం ఎట్టి పిరిస్థిలో లంబాడి లకు మంత్రి పదవి ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రభుత్వానికి హెచ్చరించారు. రాబోయే రోజులో ఉద్యమం తీవ్రత చేసి తమ డిమాండ్ లను సాధించుకుంటంఅన్ని డిమాండ్ చేసారు. అతి త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమలను ఉదృతంహొచేస్తామన్నారు.

## గడ్డి మందు సేవించి యువకుడు మృతి



**-మొలంగూర్ గ్రామంలో విషాదం...**

**శంకరపట్నం:జూలై31(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన గూళ్ళ శ్రీకాంత్ (25)అనే యువకుడు గడ్డి మందు సేవించి గురువారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.మొలంగూర్ గ్రామానికి చెందిన గూళ్ల శ్రీకాంత్ తండ్రితో కలిసి సొంత భూమితో పాటు కొంత వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు, కాగా బుధవారం గడ్డి మందు సేవించిన శ్రీకాంత్ ను కుటుంబ సభ్యులు గమనించి హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.అందరితో కలివిడిగా ఉండే శ్రీకాంత్ మృతి పట్ల గ్రామంలో విషాదం నెలకొంది.కుటుంబ సభ్యుల రోదనలుహొమిన్నంటాయి.

## ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా బోరు బావి ఏర్పాటు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



**కొడిమ్యాల:జులై 31 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

ఈ రోజు కోడీమ్యాల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, నాచుపెల్లి బ్రిడ్జి సమీపంలో గల వైకుంఠ దామం వద్ద ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా బోరు త్రవ్వింపు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినది. గ్రామ అభివృద్ధి కోసం అడగగానే నిధుల విడుదలకు చొరవ చూపిన కేంద్ర సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ గారికి, కోడీమ్యాల తాజా మాజీ సర్పంచ్ శ్రీమతి ఏలేటి మమత,నర్సింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నరేష్, కొండయ్య, మార్గం చిరంజీవి, అనిల్, అంజి మరియు అనేకమంది గ్రామ ప్రజలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతంహొచేశారు.

## స్వర్ణగిరి శ్రీనివాసుడికి తిరుప్పావడ సేవ...



**-ఘనంగా శ్రీవారి నిత్య కళ్యాణ మహోత్సవం...**

**-సర్వాభీష్ట సిద్ధికి మహా సుదర్శన నరసింహ హోమం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని , లడ్డు , వడ, తదితర పిండి వంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి రవణాచార్యుల దివ్యకరములచే అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. చిత్త నక్షత్రాన్ని పురస్కరించుకొని సుదర్శన జయంతి వైభవంగా జరిగింది. ఉదయాత్ పూర్వం శ్రీ స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్య ఆరాధనలు పూర్తిచేశారు. తిరుప్పావడ సేవ అనంతరం ఆలయం లోని లక్ష్మి మంటపంలో శ్రీ పద్మావతి అమ్మవారిని , సుదర్శన చక్రత్తాళ్వార్ ను కొలువుదీర్చి నవకలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం సర్వాభీష్ట సిద్ధికి సుదర్శన నరసింహ హోమం నిర్వహించారు. పూర్ణహుతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమం లో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు కుటుంబ సభ్యులుహొపాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం...




**-జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే...**

**జైనూరు జులై 31, ( మన వార్త ) ప్రతినిధి**

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నూతన, కుటుంబ సభ్యుల చేర్పులతో రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ లతో కలిసి హాజరై లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, వివాహం అయినవారు, పిల్లల పేర్లను రేషన్ కార్డులలో నమోదు కొరకు మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నట్లయితే తహసిల్దార్, సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జైనూర్ మండలానికి 913 నూతన రేషన్ కార్డులు, 1 వేయి 595 మంది సభ్యుల పేర్లు రేషన్ కార్డులలో నమోదు చేసి రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తుందని, లబ్ధిదారులు సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరడంలో రేషన్ కార్డులే ప్రామాణికంగా నిలుస్తాయని తెలిపారు. అనంతరం జైనూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చేయూత పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని సందర్శించారు. తపాల శాఖ ద్వారా పింఛన్ పంపిణీ చేపడుతున్నందున పింఛన్దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వృద్ధాప్య పింఛనుదారులకు నీడ, త్రాగునీటి వసతి కల్పించాలని, ఎక్కువసేపు పింఛనుదారులను త్వరగా పంపిణీ చేసి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అడా బిర్మావ్, సహాయ పౌరసరఫరాల శాఖ అధికారి సాదక్, రెవెన్యూ సిబ్బంది, డి. పి. ఎం. శేష రా, పంచాయితీ కార్యదర్శి, తపాలా సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులుహొపాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవ అవగాహన సదస్సు







**కీసర జూలై 31( మన వార్త ప్రతినిధి)**

పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి, కీసర మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చట్టంపై పూర్తి అవగాహన ఉండాలిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (అట్రాసిటీ యాక్ట్) గురించి ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తులను కులం పేరుతో దూషించడం, వేధించడం, దాడి చేయడం వంటివి ఈ చట్టం ప్రకారం నేరాలుగా పరిగణించబడతాయని తెలిపారు. సామాజిక వివక్ష, ఆర్థిక దోపిడీ, భౌతిక దాడులను నిరోధించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు.ప్రజా సమస్యలపై దృష్టికొన్ని గ్రామాల్లో రేషన్ కార్డు సమస్యలు, ముఖ్యంగా రేషన్ కార్డుల్లో పేర్లు లేకపోవడం, పిల్లల పేర్లు చేర్చడంలో ఎదురవుతున్న ఇబ్బందులపై ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని వెంకయ్య అన్నారు. మీ-సేవాలో అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజలు తమకు ఫిర్యాదుచేశారని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండిస్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... పౌర హక్కుల పరిరక్షణ కోసం తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని, ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గురుకుల కళాశాలలు, పాఠశాలలను ఏర్పాటు చేసిందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలోహొపాల్గొన్నారు.

# మండలంలో నేడు కొత్త రేషన్ కార్డుల పంపిణీ..



**-స్థానిక తహసిల్దార్ మురళి గౌడ్...**

**పెబ్బేరు.జూలై31 (మన వార్త ప్రతినిధి)** మండలంలో నేడు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి పెబ్బేరు పట్టణంలోని సహారా ఫంక్షన్ హాల్ లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు స్థానిక తహసిల్దార్ మురళి గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మురళి గౌడ్ మాట్లాడుతూ కొత్తగా అప్లై చేసుకున్న 2600 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. నూతన రేషన్ కార్డుకు అప్లై చేసిన వారందరూ సకాలంలో వచ్చి ఎమ్మెల్యే మేఘారెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డులు పొందాలనిహొకోరారు.

## బైకును ఢీ కొట్టిన టాటా ఏసీ వాహనం ముగ్గురికి తీవ్రగాయాలు...



**చిన్న శంకరంపేట జూలై 31 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో బైకును టాటా ఏసీ వాహనం ఢీకొనడంతో బైకుపై ప్రయాణిస్తున్న కాజాపూర్ తాండకు చెందిన రమేష్ జీవన్ సుధాకర్ లకు తీవ్ర గాయాలయ్యాయి, టాటా ఏసి వాహనం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన వాహనంగా గుర్తించారు, తీవ్ర గాయాలకు గురైన ఒక్కరిని గాంధీ ఆసుపత్రికి తరలించగా మరో ఇద్దరిని మెదక్ ఆసుపత్రికి తరలించారు, వారిలో ఒకరికి కాలు చేయి విరిగినట్టుహొసమాచారం.

# తెలంగాణ అమరవీరుడి కి నివాళులు



**జహీరాబాద్, జులై 31 (మన వార్త):** తెలంగాణ అమర వీరుడికి ఘనంగా నివాళులు అర్పించారు. జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం మల్గి గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో న్యాల్కల్ మండలం బసంత్ పూర్ గ్రామానికి చెందిన తెలంగాణ అమరవీరుడు ఇషాన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జడ్గొండ మారుతి, మాజీ ఎంపిటిసి శివానంద, శ్రీపతి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్ధారెడ్డి, యువ నాయకులు శాంత్ కుమార్, గణపతి తదితరులుహొపాల్గొన్నారు.

# ఆమరణ నిరాహారదీక్ష...




**జమ్మికుంట, జులై 31( మన వార్త ప్రతినిధి):**
మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలని వర్షాకాలంలో ప్రతియేడు వరదతో ముంపుకు గురవుతుందని,ముంపుకు గురికాకుండా వరద కాలువ నిర్మాణం చేపట్టాలని కాలానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు రవీందర్ గురువారం ఆమరణ నిరాహారదీక్ష చేపట్టాడు. దీక్షకు కాలని వాసులు మద్దతు తెలిపారు. సమాచారం అందుకున్న మున్సిపల్ కమిషనర్,పోలీసులు దీక్ష స్థలానికి చేరుకుని, శాశ్వత పరిష్కారానికి ఉన్నతాధికారులకు నివేదిక అందించామని నిధులు మంజూరు కాగానే వరద కాలువ నిర్మాణం చేస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు. రవీందర్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా ప్రతి ఏటా వర్షాకాలం వరద మందుకు గురై ఆస్తి నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం వచ్చిందంటే కాలనీవాసులకు కంటిమీద కునుకు లేకుండా భయపడుతూ బ్రతుకుతున్నారు. ముంపుకు గురైన ప్రతిసారి ఉన్నతాధికారులు, కలెక్టర్, కాలనీని సందర్శించి వెళుతున్నారు, కానీ శాశ్వత పరిష్కారం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్ళీ వరదతో కాలని ముంపుకు గురికాకుండా ముందే శాశ్వత పరిష్కారం చేయాలనిహొడిమాండ్హొచేశారు.

# రైతుల పంట పొలాలకు వెంటనే విద్యుత్ సరఫరా చేయాలి



**-వంటేరు ప్రతాప్ రెడ్డి..**
**-గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్..**

**వర్గల్ జూలై 31, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** వర్గల్ పారిశ్రామిక వాడలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు అండగా బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ వంటేరు పేర్కొన్నారు వర్గల్ మండలం నగరం తండా రోడ్డుపై రైతులు బాధితులు గురువారం పెద్ద ఎత్తున ఆందోళన చేశారు ఈ క్రమంలో వంటేరు ప్రతాప్ రెడ్డి రైతులకు అండగా నిలుస్తూ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పరిశ్రమల ఏర్పాటుకు భూములు సేకరించగా, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు అక్రమంగా కేసులు వేస్తూ పరిశ్రమలు రాకుండా అడ్డుకోవడంతోపాటు నష్టపరిహారం ఇవ్వకుండా, ప్లాట్లు కేటాయింపు జరగకుండా కోర్టులలో కేసులు వేస్తూ రైతుల ప్రయోజనాలను అడ్డుకొని రైతుల నోట్లో మట్టి కొట్టి రైతుల నడ్డి విరిచి రైతులను మోసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం పై వంటేరు ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వర్గల్ మండలంలోని పల్లి అవుసులోని పల్లి గ్రామంలో ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దామోదర్ రాజనర్సింహ, ఉత్తంకుమార్ రెడ్డి లు ఆ రోజు టెంట్లు వేసుకొని కూర్చొని కెసిఆర్ ప్రభుత్వం ఎకరానికి 10 లక్షల రూపాయలు మాత్రమే ఇస్తుంది, మేము కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎకరానికి 50 లక్షల రూపాయల పరిహారం ఇస్తామని ఇప్పటి మంత్రులు పొన్నం ఉత్తంకుమార్ రెడ్డి దామోదర్ రాజనర్సింహ ఉత్తర ప్రగల్భాలు పలికి రైతులను, ప్రజలను రెచ్చగొట్టి భూ సేకరణను , పరిశ్రమలు రాకుండా అడ్డుకొని, రైతులకు ఆనాడు నష్టపరిహారం, ఇవ్వకుండా, ప్లాట్లు రైతులకు ఇవ్వకుండా కోర్టులలో కేసులు వేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులు రైతుల నోట్లో మట్టి రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిరైతులు జీవితాలతో చెలగాటం మాడుతూ రైతులను పట్టించుకోక పోవడం నష్టపరిహారాలు ఇవ్వలేకపోవడం ప్లాట్లు కేటాయించకపోవడం కరెంటు కనెక్షన్లు తీసివేయడం చాలా దుర్మార్గం అని తెలిపారు మా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎకరానికి 50 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఆరోజు టెంట్లు వేసుకుని కూర్చున్న మంత్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మీది నోరు అయితే, మోరీ కాకపోతే, ఆరోజు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజున్నది మీ కాంగ్రెస్ ప్రభుత్వమే కదా మీకు చీము నెత్తురు ఉంటే రైతుల పట్ల ప్రేమ ఉంటే ఆరోజు మీరు ప్రజలకు ఇచ్చిన మాటలకు రైతుల ఇచ్చిన మాటలకు కట్టుబడి ఉంటే రైతులకు మోసం చేయకుండా, రైతుల నోట్లో మట్టి కొట్టకుండా, ప్రతి ఎకరానికి 50 లక్షల రూపాయల పరిహారం తోపాటు ప్లాట్లు ఇవ్వాలని రైతుల పక్షాన వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు దేవునికి నాగరాజు, సర్పంచులు కర్ణాకర్ జానీ నాయకులు రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి దిలీప్ రైతులు బాధితులుహొతదితరులున్నారు

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సరిపడా నిధులను కేటాయించాలి



**-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్...**

**జమ్మికుంట, జులై 31( మన వార్త ప్రతినిధి):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల వద్ద సర్వే నిర్వహించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సరిపడనిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యార్థులను పట్టించుకునే పరిస్థితి ఎక్కడా లేదని మండి పడ్డారు. అదేవిధంగా అరకొర నిధులతో కాలాన్ని గడిపేస్తూ విద్యార్థులకు పూర్తిగా అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజాన్లు రాష్ట్రవ్యాప్తంగా తరచూ చూస్తున్నాం నాసిరకమైన కూరగాయలు మరియు సామాన్లు వాటికి సంబంధించినవి వాడడం ద్వారా విద్యార్థులు తినే భోజనంలో వారు ఫుడ్ పాయిజన్లకు గురి అవుతున్నారని అన్నారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటు, విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో పర్యవేక్షించే వారు లేకపోతే విద్యార్థులకు ఏ విధంగా లాభం జరుగుతుంది అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అన్ని శాఖలకు మంత్రులు ఉన్నారు కానీ కీలకమైన విద్యాశాఖకు మంత్రి లేకపోవడం దేనికి సంకేతం అని దీని ద్వారా పూర్తిగా విద్యార్థుల నష్టపోవాల్సిన పరిస్థితి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా నిధులు కేటాయించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎడల కలెక్టరేట్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సందేశ్,నాయకులు సన్నీ,అభిలాష్, వాసు తదితరులుహొపాల్గొన్నారు.

# రక్తదానం చేస్తే ఏం జరుగుతుంది?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే శరీరంలో తగినంత బ్లడ్ లెవల్స్ ఉండాలి. వివిధ వ్యాధుల బారినుంచి మనల్ని మనం కాపాడుకోవడంలోనూ రక్తం కీలపాత్ర పోషిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోడ్డు ప్రమాదాల్లో గాయపడటం, రక్తహీనత ఏర్పడటం వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేది బ్లడ్ మాత్రమే. అందుకే రక్త దానం ప్రాణ దానంతో సమానమని అంటుంటారు నిపుణులు. అయితే రక్తం ఎవరికి అవసరం? బ్లడ్ డొనేషన్ వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం పడుతుంది తదితర విషయాలు తెలుసుకుందాం. ప్రతీ సంవత్సరం మనదేశంలో సుమారు 4 లక్షలకు పైగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. 25 శాతం మంది పురుషులు, 57 శాతం మంది మహిళలు, 67 శాతం మంది పిల్లలు, 52 శాతం మంది గర్భవతులు రక్తహీనతతో బాధపడున్నారు. దాదాపు లక్షన్నర మంది ప్రమాదాల్లో గాయపడి చనిపోతున్నారు. గాయపడినప్పుడు అధిక రక్త స్రావం కావడంవల్లే ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితి పోవాలంటే వ్యక్తులుగా మనం నిర్వర్తించాల్సిన బాధ్యలు కూడా ఉన్నాయంటున్నారు నిపుణులు. అలాంటి వాటిలో ముఖ్యమైంది రక్త దానం చేయడం. కొందరు తమ శరీరం బలహీన పడుతుందని బ్లడ్ డొనేట్ చేయడానికి వెనుకాడుతుంటారు. కానీ ఇది కేవలం అపోహ మాత్రమే. బ్లడ్ డొనేషన్ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బ్లడ్ డొనేషన్ వల్ల ఎటువంటి నష్టమూ ఉండదు. రక్తం ఇచ్చినవారి శరీరం బలహీన పడుతుందనేది కేవలం ఒక అపోహ మాత్రమే. పైగా రక్త దానం చేయడంవల్ల పాత రక్తకణాలు పోయి, కొత్త రక్తకణాలు ఏర్పడతాయి. దీనివల్ల శరీరంలో సహజంగానే కొత్త రక్తం ప్రొడ్యూస్ అవుతుంది. బాడీలో ఐరన్ లెవల్స్ అధికమైతే రక్తనాళాల్లో ఆటంకానికి దారితీయవచ్చు. ఇతర అనారోగ్యాలు కూడా ఏర్పడవచ్చు. అయితే రక్త దానం చేసేవారిలో ఈ సమస్య ఉండదు. పైగా ఐరన్ లెవల్స్ కంట్రోల్లో ఉంటాయని, గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుందని నిపుణులు చెప్తున్నారు. బ్లడ్ డొనేట్ చేసినప్పుడు శరీరంలో కొత్త ప్లాస్మా ఏర్పడుతుంది. ఈ ప్రక్రియవల్ల ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. వివిధ రకాల జబ్బులు, రోగాలు, అంటు వ్యాధులు రాకుండా కాపాడుతుంది. అంతేకాకుండా రక్తదానంవల్ల క్యాన్సర్ వచ్చే రిస్క్ కూడా తగ్గుతుందని నేషనల్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అమెరికా నిపుణుల అధ్యయనంలో వెల్లడైంది.

# లక్ష్యాన్ని ముద్దాడిన ఉద్ధం సింగ్

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వారెందరో... అయితే అమర వీరుడు ఉద్దం సింగ్ ఆత్మార్పణం ఒక ప్రత్యేకం. కళ్ళముందే అగణిత ప్రాణాలను కిరాతకంగా తుపాకీ గుళ్ళకు బలి చేసిన శ్వేత జాతి అధికారిని హతమార్చి పగ తీర్చుకున్న సందర్భం. దేశ చరిత్రలో చెరిగి పోలేని దేశభక్తికి పరాకాష్టగా నిలిచిన ముఖ్య ఘట్టం. జలియన్ వాలా బాగ్ మారణ కాండలో ప్రాణాలతో బయటపడిన యువకుడు తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చడానికి, పగ తీర్చుకోవడానికి ఏళ్ళ తరబడి నిరీక్షించి, లక్ష్య సాధనలో దేశాన్ని వదిలి, విదేశానికి శ్రమకోర్చి వెళ్ళి, సమయం కోసం వేచి ఉండి, నర రూప రాక్షసుడైన డయ్యర్ ను హత మార్చి, ఉరి తాడును ముద్దాడిన దేశం గర్వించదగ్గ అమరుడు ఉద్దమ్ సింగ్ సాహసోపేత నేపద్యం అనన్య సామాన్యం, అపూర్వం, అసమానం. ఈ చారిత్రక నేపథ్యం గురించి తెలుసు కోవాలంటే వంద ఏళ్లు వెనకకు వెళ్లాల్సిందే. పంజాబ్, బెంగాల్ లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులు తున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలని కట్టబెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగు బాటు దారునిగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్త మయ్యాయి. ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాలపాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసిఉన్నాయి. కాల్పుల కారణంగా వందల మంది మరణించారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణించారు. 2000 మందికి పైగా గాయపడ్డారు. అక్కడ స్మారక చిహ్నంపైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13న జలియన్ వాలా బాగ్ లో శాంతియుతంగా వేల మంది సామాన్య పౌరులు సమావేశం అయి ఉండగా పోలీసులతో చుట్టు ముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. షేర్ సింగ్ (ఉధం సింగ్) 1899 డిసెంబర్ 26 న పంజాబ్ లో సంగ్ర జిల్లా సునం అనే గ్రామంలో కాంబోజి సిక్ కుటుంబంలో జన్మించాడు. తండ్రి తెహల్ సింగ్ పొరుగు గ్రామమైన ఉపాల్ లో జమ్ము రైల్వే క్రాసి కాపలా దారుగా జీవనం సాగించేవారు. ఉదం సింగ్ తల్లి 1901 తండ్రి 1లో చనిపోయారు. షేర్ సింగ్ (ఉధం సింగ్ ) వారి తల్లి తండ్రు చనిపోయాక అన్న ముక్తా సింగ్ తో కలిసి అమృత్ సర్ లో సెంట్రల్ ఖల్సా అనాథ ఆశ్రమంలో చేరారు. అక్కడ సిక్కులకి మతపరమైన దీక్ష చేసి అక్కడ వారి చేత ఉదం సింగ్ అనే పేరుని స్వీకరించాడు. మెట్రిక్యు లేషన్ చదువు 1918లో పూర్తి చేసి 1919లో ఆ అనాథ ఆశ్రమం నుండి బయటకి వచ్చాడు. జలియన్ వాలా బాగ్ సంఘటనలో యువకుడు సింగ్ కూడా ఉన్నాడు. అమానుష దాడి తన కళ్ళ ముందే జరగడం హత్యాకాండకు సూత్రధారి అయిన డైయర్ను జెనరల్ మైకెల్ ఓడ్ వాయర్ ను హతమార్చడానికి ప్రతీకారాన్ని తీర్చు కోవటానికి ప్రతిన బూనాడు. భగత్ సింగ్ విప్లవ భావాలకి ఆకర్షితుడై 1927 న భగత్ సింగ్ ఆదేశాల మేరకు విదేశాల నుండి తుపాకులు తెస్తు పోలీసులకు దొరికి 1931 వరకు జైలు జీవితం గడిపాడు. విప్లవ వీరుడు భగత్ సింగ్ ను ఉరి తీయడం సింగ్ ను కలచి వేసింది. జైలు నుండి విడుదల అయిన తరువాత చదువు పేరుతో పేరు మార్చుకుని పోలీసుల నిఘా నుండి తప్పించు కుని కాశ్మీర్, జర్మనీ మీదగా లండన్ చేరాడు. డైయ్యర్ ని హత్య చేయడానికి పగబట్టి 9 సంవత్సరాలు ఎదురు చూసి 21 సంవత్సరాల తరువాత 1940 మార్చి 13న లండన్ కాక్స్ టన్ హాల్ లో డయర్ ని అందరు చూస్తుండ గానే తుపాకీతో కాల్చి హత్య చేసి ప్రతీకారం తీర్చుకుని పోలీసులకి స్వచ్ఛందంగా పట్టుబడి, తను చంపిన కారణాన్ని నిర్భయంగా చెప్పాడు. దీంతో జూన్ 4, 1940 ఓల్డ్ బెయిలీలోని సెంట్రల్ క్రిమినల్ కోర్టులో, జస్టిస్ అట్కిన్సన్ మరణ శిక్ష విధించాడు. జూలై 31, 1940 న, ఉధమ్ సింగ్ ను లండన్ పెంటన్ విల్లే జైలులో ఉరి తీసారు.

## డిజిటల్ చెల్లింపుల్లో దూసుకెళ్తె భారత్..!

### గత ఆరేళ్లలో రూ.12000 లక్షల కోట్ల చెల్లింపులు




**-రూ.65,000 కోట్ల లావాదేవీలు...**

డిజిటల్ చెల్లింపుల్లో భారత్ దూసుకెళ్తోంది. గత ఆరేళ్లలో (2019-20 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు) రూ.12,000 లక్షల కోట్లకు పైగా విలువైన 65,000 కోట్లకు పైగా డిజిటల్ చెల్లింపుల లావాదేవీలు జరిగాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభకు వెల్లడించారు. దేశంలో డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని మరింత పెంచేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ), నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ), ఫిన్‌టెక్‌లు, బ్యాంక్‌లు, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సంబంధిత వర్గాలందరితో కలిసి పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చిన్న నగరాలు, ఈశాన్య రాష్ట్రాలు, జమ్ము కశ్మీర్‌లో డిజిటల్ చెల్లింపుల స్వీకరణకు అవసరమైన మౌలిక వసతులను టప్రోత్సహించేందుకు ఆర్‌బీఐ 2021లో పేమెంట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవల్‌పమెంట్ ఫండ్ (పీఐడీఎఫ్) ను ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. 2025 మే 31 నాటికి పీఐడీఎఫ్ ద్వారా 4.77 కోట్ల డిజిటల్ టచ్ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రపంచంలో అతిపెద్ద చెల్లింపుల వ్యవస్థగా యూపీఐ కొవిడ్ సంక్షోభ సమయం నుంచి దేశంలో డిజిటల్ చెల్లింపులు ఊపందుకున్నాయి. పెద్ద నగరాల నుంచి పల్లెల వరకు అన్ని ప్రాంతాల్లోనూ డిజిటల్ చెల్లింపుల సాంకేతికత, మౌలిక వసతులు వేగంగా విస్తరించింది. దేశంలో చౌక డేటా సేవలతో స్మార్ట్‌ఫోన్ల వినియోగం అనూహ్యంగా పెరగడం ఈ విప్లవాత్మక మార్పునకు ప్రధాన చోదకంగా పనిచేసింది. ఎన్‌పీసీఐ అభివృద్ధి చేసిన యూనిఫైడ్ పేమెంట్ సిస్టమ్ (యూపీఐ) ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద రిటైల్ రియల్ టైమ్ చెల్లింపుల వ్యవస్థగా ఎదిగింది. ప్రపంచంలో అతిపెద్ద ఇంటర్ బ్యాంక్ పేమెంట్ సెటిల్‌మెంట్ ప్లాట్‌ఫామ్ వీసా రోజువారీ లావాదేవీల సంఖ్యకు చేరువలో ఉంది. గత నెల 2న యూపీఐ ద్వారా రికార్డు స్థాయిలో 65 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఎన్‌పీసీఐ డేటా ప్రకారం.. ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో మహారాష్ట్రలో అత్యధిక యూపీఐ లావాదేవీలు జరగగా.. కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

# మామిడిపండు తినకపోవడం వల్ల ఇన్ని నష్టాలా..!



వేసవికాలం వచ్చిందంటే చాలు ఎక్కువగా మామిడి పండ్లు వంటివి తినడానికే మక్కువ చూపుతూ ఉంటారు ప్రజలు.. అందుకే వీటిని పండ్లలో రారాజుగా పిలుస్తూ ఉంటారు. తినడానికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యం మామిడి పండ్లు అందిస్తాయి పచ్చిగా ఉన్న మాగిన కూడా ఈ మామిడి పండ్లు ఎంతో ఉపయోగపడతాయి. మామిడికాయలను పచ్చళ్ళు పప్పు, కూరలుగా కూడా చేసుకుంటూ ఉంటారు. చాలామంది పండిన మామిడికాయలను తినడానికి ఇష్టపడుతూ ఉంటారు. అయితే నిపుణులు తెలుపుతున్న ప్రకారం మాగిన మామిడిపండు కంటే పచ్చికాయలను తినడమే మంచిదని తెలియజేస్తున్నారు.మామిడి పండులో విటమిన్ సి.. పుష్కలంగా లభిస్తుంది. ముఖ్యంగా ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియం, విటమి-%జు% ,కాపర్ ,ఫోలేట్ వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని సైతం పెంచడానికి సహాయపడతాయి.. అలాగే ఫైబర్ కంటెంట్ కూడా ఎక్కువగా ఉండడం వల్ల విరోచనాలు, మలబద్ధక సమస్యలను కూడా తగ్గిస్తాయట. అప్పుడప్పుడు మామిడి పండ్లను తినడం వల్ల గుండె పనితీరును కూడా మెరుగుపరిచేలా చేస్తుంది. వీటి వల్ల గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుందట. వేసవికాలంలో పండిన మామిడిపండు పచ్చిగా తినడమే మంచిది. ముఖ్యంగా గర్భవతులు పచ్చి మామిడిపండ్లు అంటే చాలా ఇష్టంగా తింటూ ఉంటారు. ఎందుకంటే ఇది వాంతులు వికారం అరికట్టడంలో చాలా ఉపయోగపడతాయి.. వేసవికాలంలో ఎదురయ్యే వడదెబ్బ భయానికి కూడా పచ్చి మామిడిపండ్లు చాలా ఉపయోగపడుతుంది. మన శరీరంలో వేడిని సైతం తగ్గించడానికి పచ్చి మామిడిపండ్లు తినడం మంచిది. మామిడి పండుని డైరెక్ట్ గా తినకుండా కాస్త ఉప్పు కారంపొడి చల్లుకొని తినడం వల్ల మరింత టేస్ట్ గా అనిపిస్తుంది. శరీరంలో ఉండే ఐరన్, సోడియం, క్లోరైడ్ వంటి ఖనిజాలను సైతం వృధా కాకుండా మామిడిపండు అరికడుతుంది. ఎవరైనా నీరసంతో ఉండేవారు వారంలో ఒక్కసారైనా మామిడిపండును తినడం వల్ల వాటి నుంచి బయటపడవచ్చు. మాగిన మామిడి పండు కంటే పచ్చి మామిడిపండుకి ఎక్కువ ప్రయోజనాలు కలిగి ఉన్నాయి.

## ఆస్తమా పేషెంట్లు ఏసీ గదుల్లో కూర్చోవచ్చా..



ఎండలు మండిపోతున్నాయి. ప్రతి ఒక్కరూ వారి ఇళ్ళలో ఏసీ వేసుకుని రెస్ట్ తీసుకుంటూ ఉంటారు. అయితే, ఆస్తమా రోగులు ఏసీ రూమ్‌లో కూర్చునే ముందు వీటి గురించి తెలుసుకోవాలి.ఎందుకంటే ఆస్తమా రోగులకు చల్లని గాలి ప్రమాదకరం. వాతావరణంలోని ధూళి కణాలు ఎయిర్ కండీషనర్‌లో కరిగి ఆస్తమా రోగులకు హాని కలిగిస్తాయి. పీల్చినప్పుడు, ధూళి కణాలు ఉబ్బసం ఉన్నవారి ఊపిరితిత్తులలోకి ప్రవేశిస్తాయి. ఇది మీ సమస్యను మరింత పెంచే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో, ఇది ఉబ్బసం ఉన్నవారికి కూడా ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి ఆస్తమా రోగులు ఏసీలో కూర్చునే ముందు ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. ఆస్తమా ఒక ప్రమాదకరమైన వ్యాధి. దీని వల్ల శ్వాసనాళాల వాపు వస్తుంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌కి కూడా కారణం కావచ్చు. దీంతో ఈ వ్యక్తి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడొచ్చు. అంతే కాకుండా , శ్వాస తీసుకునేటప్పుడు నిరంతరం శ్వాసలో గురక, దగ్గు సమస్య కూడా కొంతమంది రోగులకు పొడి దగ్గు ఉంటుంది. నిద్రలో కూడా తరచుగా దగ్గు వస్తుంది.

# మూడు నెలల్లో నిర్ణయం తీసుకోండి

మొదటి పేజీ తరువాత...

రాజ్యాంగ స్వరూపాన్ని మరోసారి గుర్తుచేసినట్టు అర్థమవుతోంది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైన 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు అన్నది వ్యాజ్యం. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని, నిర్ణీత కాలవ్యవధిలో నిర్ణయం తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని, లేదంటే నేరుగా అనర్హత వేటు విషయంలో సుప్రీంకోర్టే నిర్ణయం తీసుకోవాలని పిటిషనర్లు కోరారు. అనర్హత అభియోగాలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలలో దానం నాగేందర్ (ఖైరతాబాద్), ప్రకాష్ గౌడ్ (రాజేంద్రనగర్), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), కాలే యాదయ్య (చేవెళ్ల), సంజయ్ కుమార్ (జగిత్యాల), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్రావ్ (భద్రాచలం), బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి (గద్వాల) ఉన్నారు. వీరిలో దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ పార్టీ తరఫున బీ-ఫాం తీసుకుని లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. మిగతా నేతలు పార్టీలు మారి కండువాలు కప్పుకోవడం లేదా విప్ బేఖాతరు చేయడం వంటి చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డారని పిటిషనర్లు వాదించారు.ఆ కేసు తెలంగాణ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు చేరుకుంది. సర్వోన్నత న్యాయస్థానంలో సుదీర్ఘ వాదోపవాదనలు జరిగాయి. స్పీకర్‌కు గడవు నిర్ణయించి ఆ లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించే అధికారం సుప్రీంకోర్టుకు లేదని స్పీకర్ తరఫు న్యాయవాదులు వాదించారు. గతంలో అనేక కేసుల్లో రాజ్యాంగ ధర్మాసనాలు ఇచ్చిన తీర్పులు, రాజ్యాంగంలోని కొన్ని అధికరణల ప్రకారం సుప్రీంకోర్టు అధికారాలు ఏంటి అన్నది పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వివరించారు. కోర్టు విచారణ సమయంలో ప్రతివాదులుగా ఉన్న ఎమ్మెల్యేల్లో గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తాము పార్టీ మారలేదని,BRSలోనే కొనసాగుతున్నామని తెలిపారు. మొత్తంగా ఈ వాదనల అనంతరం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది.


# చిరంజీవితో విశ్వంభర స్పెషల్ సాంగ్..!





టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ డైరెక్షన్‌లో నటిస్తోన్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర. ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. విశ్వంభరలో చిరంజీవి, బాలీవుడ్ భామ మౌనీ రాయ్‌పై వచ్చే స్పెషల్ సాంగ్‌ను షూట్ చేశారు. గణేశ్ మాస్టర్ నేతృత్వంలో పాట చిత్రీకరణ పూర్తయిన విషయాన్ని తెలియజేస్తూ బీటీఎస్ స్టిల్స్‌ను నెట్టింట షేర్ చేసింది మౌనీ రాయ్. గత కొన్ని రోజులుగా మీ పక్కన డ్యాన్స్ చేయడం ఎంతో గౌరవంగా ఉంది చిరంజీవి సార్.. మీరు ఒక లెజెండరీ యాక్టర్ మాత్రమే కాదు. అద్భుతమైన వ్యక్తి కూడా. నేను మీతో పనిచేస్తున్నంత సేపు అపారమైన ఆప్యాయత, గౌరవాన్ని పొందాను. మీతో కలిసి పనిచేయడం మరిచిపోలేని అనుభవం. మీ దయా హృదయానికి.. మీరందించిన అత్యుత్తమ బిర్యానీకి ధన్యవాదాలు. లవ్ యూ.. అంటూ ఎమోషనల్ పోస్ట్ షేర్ చేసింది మౌనీ రాయ్. అదేవిధంగా గణేశ్ మాస్టర్ అందించిన మార్గదర్శకత్వానికి ధన్యవాదాలు. సమన్వయంతో తనకు మద్దతుగా నిలిచిన టీం మెంబర్స్ అందరినీ ప్రశంసలు కురిపించింది. సాంగ్ షూటింగ్ పూర్తవడంతో మల్లిడి వశిష్ఠ టీం ఎప్పుడు విడుదల చేస్తుందని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి.

# విజయ్ దేవరకొండతో మరోసారి రష్మిక..?



టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా మరోసారి కలిసి నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వచ్చి మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీలో కథానాయికగా మేకర్స్ రష్మిక మందన్నాని అనుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పండగనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సినిమాల విషయానికి వస్తే.. కింగ్‌డమ్ సినిమాతో విజయ్ గురువారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక విషయానికి వస్తే.. ప్రస్తుతం మైసా అనే చిత్రంలో నటిస్తుంది.

# భారత్, ఇంగ్లండ్ మధ్య ఆఖరి టెస్టు

## సమం చేసేందుకు టీమ్ఇండియా తాపత్రయం





టెస్టు క్రికెట్‌కు పూర్వవైభవం తీసుకొస్తూ అభిమానులను మునివేళ్లపై కూర్చోబెడుతున్న అండర్సన్- టెండూల్కర్ సిరీస్ ముగింపు దశకు చేరింది. భారత్, ఇంగ్లండ్ మధ్య హెూరాహెూరీగా సాగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా గురువారం నుంచి ఓవల్ వేదికగా చివరి మ్యాచ్ జరుగనుంది. ఇప్పటికే 1-2తో వెనుకబడ్డ టీమ్ఇండియా.. ఈ మ్యాచ్‌లో గెలిచి 2-2తో సిరీస్ సమం చేయాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతుండగా ఓవల్‌లో సిరీస్‌ను చేజిక్కించుకోవాలన్న పట్టుదలతో ఆతిథ్య జట్టు ఉంది. ఈ నేపథ్యంలో ఇరుజట్ల మధ్య హెూరాహెూరీ పోరు జరుగడం ఖాయంగా కనిపిస్తున్నది.ఓవల్ : సుమారు నెలన్నర రోజులుగా క్రికెట్ అభిమానులను అలరిస్తున్న అండర్సన్-టెండూల్కర్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ చివరి అంకానికి చేరింది. భారత్, ఇంగ్లండ్ మధ్య ప్రతిష్టాత్మక 'ది ఓవల్' మైదానంలో గురువారం నుంచి సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టు జరుగనుంది. సిరీస్‌లో ఇప్పటికే 1-2తో వెనుకబడ్డ టీమ్ఇండియా.. ఓవల్‌లో గెలిచి 2-2తో సమం చేయాలని భావిస్తున్నది. ఇటీవలే మాంచెస్టర్‌లో ముగిసిన నాలుగో టెస్టులో అసమాన పోరాటంతో మ్యాచ్‌ను ఓటమి నుంచి కాపాడుకున్న భారత్.. లెక్క సరిచేయాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతున్నది. మరోవైపు ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను 3-1తో గెలుచుకోవాలని ఆతిథ్య జట్టు ప్రణాళికలు రచించింది. కానీ కీలక టెస్టుకు ముందు ఆ జట్టు ప్రధాన ఆటగాళ్లను కోల్పోవడం ఇంగ్లిష్ అభిమానులను కలవరపరుస్తున్నది. గాయంతో కెప్టెన్ బెన్ స్టోక్స్ ఈ మ్యాచ్ నుంచి తప్పుకోగా మరో మూడు మార్పులతో ఇంగ్లండ్ బరిలో ఉంది.తుది జట్టులో ఎవరు..? : మాంచెస్టర్‌లో అద్భుత పోరాటంతో సిరీస్ ఆశలు నిలుపుకున్న గిల్ సేన.. ఓవల్‌లో తప్పక నెగ్గాల్సిన స్థితి నెలకొంది. ఈ మ్యాచ్‌ను ఓడినా, డ్రా చేసుకున్నా సిరీస్ పోయినట్టే! ఈ నేపథ్యంలో కీలక పోరుకు తుది జట్టు విషయంలో టీమ్‌మేనేజ్‌మెంట్ మల్లగుల్లాలు పడుతున్నది. బ్యాటింగ్ విషయంలో భారత్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదు. టాపార్డర్‌లో సుదర్శన్ మినహా జైస్వాల్, రాహుల్, గిల్ టాప్ ఫామ్‌లో ఉన్నారు. నాలుగో టెస్టులో గాయపడ్డ రిషభ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ ఆడనున్నాడు. జడేజా, వాషింగ్టన్ రూపంలో భారత బ్యాటింగ్ లైనప్ పటిష్టంగానే ఉంది.

# వన్స్‌మోర్ అంటోన్న పవన్ కల్యాణ్..?




టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ ఈ ఏడాది సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఐసీసీ టీ20 నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా అభిషేక్ శర్మ..!




ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. భారత స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ ట్రావిస్ హెడ్‌ను అధిగమించి టీ20ల్లో నంబర్ వన్ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్ ఆడకపోవడంతో హెడ్ ఒక స్థానం దిగజారి రెండోస్థానానికి పడిపోయాడు. అభిషేక్ కెరీర్‌లో ఇదే అత్యుత్తమ ర్యాంక్ కావడం విశేషం. అంతే కాదు. టెస్ట్, వన్డే, టీ20 మూడు ఫార్మాట్లలో (బ్యాటింగ్, బౌలింగ్, ఆల్‌రౌండర్) భారత ఆటగాళ్లు ఆధిపత్యం కొనసాగిస్తున్నారు. అభిషేక్‌తో పాటు శుభ్‌మాన్ గిల్ వన్డేలలో నంబర్ వన్ బ్యాట్స్‌మగా ఉండగా.. జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ బౌలర్లలో నంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు. అదే సమయంలో టెస్ట్ ఆల్ రౌండర్లలో రవీంద్ర జడేజా నంబర్ వన్, టీ20 ఆల్ రౌండర్లలో హార్దిక్ పాండ్యా నంబర్ వన్‌గా ఉన్నారు. జట్టు ర్యాంకింగ్స్‌లో వన్డేలు, టీ20ల్లో భారత జట్టు నెంబర్ వన్‌గా కొనసాగుతున్నది. అభిషేక్ ప్రస్తుతం 829 రేటింగ్ పాయింట్లతో నెంబర్ వన్ స్థానంలో ఉండగా.. ట్రావిస్ హెడ్ 814 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానంలో కొనసాగుతున్నాడు. అభిషేక్ శర్మ ఇప్పటి వరకు టీమిండియా తరఫున 17 టీ20 మ్యాచులు ఆడి 33.44 సగటు 193.85 స్ట్రయిక్ రేట్‌తో 535 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, మరో రెండు హాఫ్ సెంచరీలున్నాయి. బౌలింగ్ చేసి ఆరు వికెట్లు పడగొట్టాడు. విధ్వంసక ఓపెనర్‌గా గుర్తింపు పొందిన అభిషేక్.. టీ20ల్లో కీలక ఆటగాడిగా మారాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com